అశ్వారావుపేట మున్సిపాలిటీలో 250 రేషన్ కార్డుల పంపిణీ



అశ్వారావుపేట అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి)

వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు చేతుల మీదుగా మరో 17 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు.అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు మొత్తం 250 రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకుడు ప్రమోద్, కాంగ్రెస్ అశ్వారావుపేట టౌన్ అధ్యక్షుడు నండ్రు రమేష్, 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు, దండాబత్తుల రమేష్, షేక్ సయ్యద్ బాజీ,నార్లపాటి రాంబాబు, ఆళ్ల సత్తిబాబు , అల్లిగూడెం సర్పంచ్ కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 29:

వుదయం ప్రతినిధి

పట్టణంలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు.

గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.

లిప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారంలి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వర్షం దెబ్బకు రైతు ఆశలపై నీళ్లు!

ఎండ, ఎల్‌నినో ప్రభావంతో నీరందక అవస్థలు.. తీరా చేతికొచ్చే సమయంలో తుఫాను వానతో నేలవాలిన వరి

12 ఎకరాల కౌలు భూమిలో తీవ్ర నష్టం.. పెట్టుబడులైనా దక్కుతాయని ఆశించిన రైతుకు కన్నీరే మిగిలింది!

మునగాల, అక్టోబర్ 29 (వుదయం):ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు చివరి క్షణంలో ప్రకృతి కన్నెర్ర చేసింది. ఎండలు, ఎల్‌నినో ప్రభావంతో సాగునీరు అందక ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతు.. ఎలాగోలా పంటను కాపాడుకుంటూ వచ్చాడు. పంట చేతికొచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం, వీచిన బలమైన గాలులు అతని ఆశలను నేలమట్టం చేశాయి. పంట నష్టంతో అప్పులు ఎలా తీర్చాలో, పెట్టుబడులు ఎలా రాబట్టుకోవాలో తెలియక ఆ రైతు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.

కౌలు భూమిలో కష్టాల సాగు..

మునగాల మండల కేంద్రానికి చెందిన ముంత లింగయ్య అనే రైతు తన జీవనాధారం కోసం కౌలుకు తీసుకున్న సుమారు 12 ఎకరాల భూమిలో వరి సాగు

చేస్తున్నాడు. సాగు ప్రారంభం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. ఎండలు, ఎల్‌నినో ప్రభావంతో సాగునీరు సకాలంలో అందక పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డాడు. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా పంటను సాగు చేస్తూ, కనీసం పంట చేతికొస్తే పెట్టిన పెట్టుబడులైనా తిరిగి వస్తాయని ఆశపడ్డాడు.

చేతికొచ్చే సమయంలో ప్రకృతి దెబ్బ!

పంట కోతకు సిద్ధమవుతున్న తరుణంలో రెండు రోజుల క్రితం తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి తోడు బలమైన గాలులు వీయడంతో వరి పైరు నేలవాలిపోయింది. నెలల తరబడి శ్రమించి పండించిన పంట కళ్లముందే నేలకొరగడంతో రైతు ఆశలు అడియాశలయ్యాయి. ఇప్పటికే సాగునీటి కొరతతో దిగుబడిపై ప్రభావం పడగా, ఇప్పుడు అకాల వర్షం, ఈదురుగాలులు మరింత నష్టాన్ని మిగిల్చాయి. పంట నేలవాలడంతో ధాన్యం నాణ్యత దెబ్బతినడంతో పాటు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతు ఆందోళన చెందుతున్నాడు.

పెట్టుబడులైనా దక్కుతాయనుకుంటే..

కౌలు చెల్లింపులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగునీరు, కూలీల ఖర్చుల కోసం ఇప్పటికే పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిన లింగయ్యకు పంట నష్టం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. పంట దిగుబడి ద్వారా కనీసం పెట్టుబడులైనా తిరిగి వస్తాయని భావించిన తరుణంలో ప్రకృతి వైపరీత్యం రూపంలో ఎదురైన దెబ్బతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. కౌలు రైతులకు పంట నష్టం వాటిల్లితే ఆర్థిక భారం మరింత పెరుగుతుందని, పెట్టుబడులు తిరిగి రాకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

అధికారులు ఆదుకోవాలి..పంట నష్టంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముంత లింగయ్య వంటి రైతులను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితిని గుర్తించి, వారికి కూడా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పంట పండితేనే పండుగ.. నష్టపోతే కన్నీళ్లేనా?రైతు కష్టానికి ప్రకృతి సహకరించకపోతే అతని బతుకు ఎంతటి దయనీయంగా మారుతుందో ముంత లింగయ్య పరిస్థితి అద్దం పడుతోంది. సాగునీటి కొరతను తట్టుకుని పంటను కాపాడుకున్న రైతుకు, చివరి దశలో కురిసిన వర్షం తీరని నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం శ్రమించిన రైతన్నకు అండగా నిలవాల్సిన సమయం ఇదే. సంబంధిత అధికారులు స్పందించి పంట నష్టాన్ని పరిశీలించి, బాధిత రైతును ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎర్రవరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రచారం

కోదాడ అక్టోబర్ 29(వుదయం)

ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కాపుగల్లు సర్పంచ్ అప్పారావు, బెల్లంకొండ బ్రహ్మం, దొంగల లక్ష్మీనారాయణ, పొట్ట కిరణ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అన్నెం అంజిరెడ్డి, వరదారావు, మామిడి సైదులు, కాంతారావు, కనకారావు, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతుగా మూల వెంకటరెడ్డికి అవార్డు

కిషన్ మహారాజా అవార్డ్స్--2026లో సూర్యాపేట జిల్లా నుంచి గుర్తింపు

మునగాల, అక్టోబర్ 29 (వుదయం):మునగాల మండలానికి చెందిన రైతుకు జిల్లా స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన రైతు మూల వెంకటరెడ్డి జిల్లా ఆదర్శ రైతుగా ఎంపికై కిషన్ మహారాజా అవార్డ్స్--2026ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న శిల్పకళా వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు.వైస్ టీవీ డిజిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి ఎంపికైన ఆదర్శ రైతులకు అవార్డులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మూల వెంకటరెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుంచి ఆదర్శ రైతుగా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతుగా తనకు గుర్తింపు లభించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. తనను అవార్డుకు ఎంపిక చేసిన వైస్ టీవీ డిజిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, వైస్ టీవీ యాంకర్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వారి చేతుల మీదుగా మూల వెంకటరెడ్డికి శాలువా కప్పి, షీల్డ్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు.నారాయణగూడెం గ్రామానికి చెందిన రైతుకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు కోసం మధిరలో విస్తృత ప్రచారం.

మధిర, అక్టోబర్,29, వుదయం, ప్రతినిధి:మధిర పట్టణంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని జడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.గురువారం మధిర పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను సందర్శించి పట్టభద్రుల ఓటు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించని కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రులు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ నాయకులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, కౌన్సిలర్ వై.వి. అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, ఐలూరి ఉమామహేశ్వరరెడ్డి, ఆళ్ల నాగబాబు, పెద్దపూడి సుధాకర్ (చంటి) తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

దమ్మపేట అక్టోబర్ 29 వుదయం ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం మాజీ సర్పంచ్ కొణుసోతు రూప్ సింగ్ సూర్య వేణి దంపతుల కుమార్తె డాక్టర్ నందిని, డాక్టర్ దినేష్‌ల వివాహ వేడుక సత్తుపల్లిలోని రాణి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరైన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పిలుపు

మునగాలలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

మునగాల, అక్టోబర్ 29 (వుదయం):తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పిలుపునిచ్చారు. మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయసింహారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన సమాధానం చెప్పాలని కోరారు. కర్ణాటకలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో, అదే విధంగా తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి పాఠశాలలో పట్టభద్రులను కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి తమ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, సుంకరి అజయ్‌కుమార్, కోలా ఉపేందర్, గడ్డం లింగయ్య, వల్లోజు వసంతకుమార్, వల్లోజు నరసింహారావు, ఎస్.కె. సైదా, నారగాని వెంకన్న, ఎస్.కె. జానీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలి

కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి . 29 అక్టోబర్ 2026. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేసి సుందరీకరించాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నాయకులకు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి లు తక్షణమే స్పందించి మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. విగ్రహాలను పాక్షికంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు రోజుల క్రితం స్వామి వివేకానంద విగ్రహ ప్రదేశాన్ని గుర్తు తెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేసారని, సంఘటన జరిగి మూడు రోజులవుతున్నా ఇంతవరకు మున్సిపల్ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ మహనీయుల విగ్రహాన్ని సందర్శించకపోవడం విచారకరమన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, స్వామి వివేకానంద విగ్రహాలకు మరియు అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేసి సుందరీకరించాలని డిమాండ్ చేశారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకల సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, ఆ తర్వాత మహనీయుల విగ్రహాలను పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిందన్నారు.

నాయకులకు, అధికారులకు భువనగిరి జిల్లా కేంద్రం అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే వెంటనే మహనీయుల విగ్రహాలకు రక్షణ కంచె ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో సుందరీకరించాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

విష రసాయనాల గడ్డి తిని 15 గొర్రెల మృతి!

రోడ్డు పక్కన రసాయనాల అవశేషాలు వదిలేయడమే కారణమా?

గొర్రెలకు వైద్యం అందిస్తున్న పశువైద్య సిబ్బంది

మునగాల, అక్టోబర్ 29 (వుదయం):

మునగాల మండలం మాదారం గ్రామంలో విష రసాయనాలతో కలుషితమైన గడ్డిని తిని సుమారు 15 గొర్రెలు మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రోడ్డు పక్కన వదిలివేసినట్లు భావిస్తున్న విష రసాయనాల అవశేషాలతో కూడిన గడ్డిని గొర్రెలు తినడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో సుమారు 15 గొర్రెలు మృత్యువాత పడగా, మరికొన్ని గొర్రెల అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెటర్నరీ సిబ్బంది గ్రామానికి చేరుకుని అస్వస్థతకు గురైన గొర్రెలకు వైద్య చికిత్స అందిస్తున్నారు. గొర్రెల మృతితో బాధిత కాపరికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. రోడ్డు పక్కన విష రసాయనాల అవశేషాలను నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్లే ఈ ఘటన జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సంబంధిత అధికారులు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, గొర్రెల మృతికి గల కారణాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. రసాయన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బాధిత గొర్రెల కాపరికి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

కరువు మండలాలకు వెంటనే నిధులు మంజూరు చేయండి

టిడిపి పార్లమెంటరీ కమిటీ సభ్యులు రాములు యాదవ్

దామరగిద్ద అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి)

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాలకు వెంటనే నిధులు మంజూరి చేయాలని టిడిపి పార్లమెంటరీ హడ హాక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు కురవక రైతులు పంటలు పండించలేకపోయారని ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. దీనితో వెంటనే కరువు మండలాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సతీష్ ఫ్యాన్సీని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర, అక్టోబర్,29, వుదయం, ప్రతినిధి: మధిర పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సతీష్ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్,న్యూ 5జీ సూపర్ మార్కెట్‌ను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు.పట్టణంలోని వర్తక సంఘం ఎదురుగా, వినాయకుడి గుడి ఎదురురోడ్డులో ఏర్పాటు చేసిన ఈ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోనా జనార్ధన్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధనికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎ. సతీష్ మాట్లాడుతూ, వినియోగదారులకు అవసరమైన కిరాణా సరుకులు, ఫ్యాన్సీ వస్తువులు, స్టేషనరీ, సౌందర్య సాధనాలు తదితర అన్ని రకాల వస్తువులను ఒకే చోట అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నూతన వ్యాపార సంస్థ ప్రారంభంతో పట్టణ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన కొనుగోలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, పలువురు ప్రముఖులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

- కాంపాటి గురవయ్య గురు స్వామి 18వ పడి.

చిలుకూరు, అక్టోబర్ 29:(వుదయం)
చిలుకూరు మండల కేంద్రంలో జరుగు కంపాటి గురవయ్య గురు స్వామి (వార్త రిపోర్టర్) 18 వ పడి సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం, ఆంజనేయ స్వామి పీఠం కొత్త చిలుకూరు ఆధ్వర్యంలో, నిర్వహించే నవంబర్ 14 శనివారం ఐదు గంటలకు గ్రామంలో నగర సంకీర్తన నవంబర్ 15వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు 18 కలశములతో మహా మండల పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కొండల్ గురు స్వామి సారధ్యంలో గురువారం (కరపత్రం) పోస్టర్లు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కొత్త చిలుకూరు పీఠం అయ్యప్ప స్వాములు, నరసింహ స్వాములు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు డైరెక్టర్ కర్నాటి వజ్రమ్మ వెంకటేశం

గట్టుప్పల్, 29 అక్టోబర్ (వుదయం): ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కర్నాటి వజ్రమ్మ, వెంకటేశం దంపతులు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వజ్రమ్మకు ఆయన పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు.
చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు. జాతీయస్థాయిలో తెలంగాణ నేతన్నలకు ప్రాతినిధ్యం దక్కడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం

చిలుకూరు అక్టోబర్ 29:(వుదయం)

మండల పరిధిలోని జెర్రిపోతుల గూడెం ఎస్సీ కాలనీ నుంచి పాత ట్రాన్స్ఫార్మర్ వరకు ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్తో 40 ఏళ్లుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో వైర్లు తెగిపడతాయనే భయంతో ఆందోళన చెందేవారు. సర్పంచ్ లలిత, ఉపసర్పంచ్ దుర్గమ్మ, పాలకవర్గ సభ్యుల కృషితో సమస్య పరిష్కారం కావడంతో ఏఈ శివ, లైన్మెన్ తోడేటి నాగరాజు, వర్కర్ రాంశెట్టి శ్రీనివాసరావును, గ్రామ ప్రజలు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఘనంగా సన్మానించారు.

దమ్మపేట గురుకుల కళాశాలకు 7 కంప్యూటర్లు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి):
దమ్మపేట టీజీ టీ డబ్ల్యూ ఆర్ జె సి గిరిజన గురుకుల కళాశాల సి ఓ ఈ విద్యార్థుల ఆన్‌లైన్ శిక్షణ సౌకర్యాల కోసం ఇన్ఫోసిస్ కంపెనీ తరఫున ఉచితంగా 7 కంప్యూటర్లను అందించారు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తోడ్పాటుతో ఈ కంప్యూటర్లను కళాశాలకు అందజేశారు
విద్యార్థులు ఈ కంప్యూటర్లను వినియోగించుకుని ఆన్‌లైన్ శిక్షణ తరగతుల ద్వారా జేఈఈలో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతారామ్ , ఎమ్మార్వో మద్దినేని మురళి , మండల అధికారులు, పర్వతనేని ప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రైతులను ఆదుకోండి..!

యర్రబోయినపల్లిలో 300 నుంచి 500 ఎకరాల్లో పంట నష్టం అంచనా

క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిహారం అందించాలి

గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు విజ్ఞప్తి

కల్లూరు,అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి): అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పంటలు నేలకొరిగి తీవ్రంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహారం అందించాలని కోరారు.

యర్రబోయినపల్లి గ్రామ పరిధిలో సుమారు 1,500 ఎకరాల్లో వరి సాగు చేయగా, తుఫాను ప్రభావంతో 300 నుంచి 500 ఎకరాల వరకు పంటలు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసిన రైతులకు ప్రకృతి వైపరీత్యం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగు పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులు, పంట నష్టంతో మరింత ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.
వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గ్రామంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి, పంట నష్టంపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోయినప్పుడు ప్రభుత్వం వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పోట్రు శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని పంట నష్టం అంచనా, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతు సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ

నవంబరు 15న నల్లగొండలో భారీ బహిరంగ సభ

అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 29వుదయం ప్రతినిధి
నల్గొండ పట్టణ కేంద్రంలో
రైతుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాలకు నల్లగొండలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తెలిపారు. నవంబరు 15 నుంచి 18 వరకు నల్లగొండలో మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం ఆయన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర కోశాధికారి మూడో శోభనాయక్, జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు.
ఈ సందర్భంగా విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ.. మహాసభలకు దేశవ్యాప్తంగా 1,200 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 90వ వార్షికోత్సవం సందర్భంగా ఈ మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటం, తేభాగా, పున్నప్రా-వాయలార్, వర్లీ ఉద్యమాల స్ఫూర్తితో రైతుల హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1.58 కోట్ల మంది సభ్యులతో అఖిల భారత కిసాన్ సభ అతిపెద్ద రైతు సంఘంగా కొనసాగుతోందని వివరించారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, రైతులపై వాటి ప్రభావం తదితర అంశాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.
15న లక్ష మంది రైతులతో ప్రదర్శన
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ.. నవంబరు 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలాది మంది యువ కార్యకర్తలతో రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ఉంటుందన్నారు. నవంబరు 14 నుంచి 16 వరకు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసే ప్రదర్శన ఏర్పాటు చేస్తామని చెప్పారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళారూపాలను చాటిచెప్పేలా మూడు రోజులపాటు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు.
కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చ
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత రైతాంగంపై చూపే ప్రభావాన్ని మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తీగల సాగర్ తెలిపారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు దేశీయ రైతులకు ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. గత మూడున్నరేళ్లలో రైతు ఉద్యమాలు సాధించిన విజయాలు, ఎదురైన సమస్యలను సమీక్షించి, రాబోయే మూడేళ్లకు పోరాట ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.
నవంబరు 15న జరిగే ప్రదర్శన, బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందా కారత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు అశోక్ ధావలే, జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ ప్రసంగిస్తారని వెల్లడించారు. మహాసభలు, బహిరంగ సభకు తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుంచి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉడుత రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ హషం, ఎం.డి. సలీం, దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, పరిపూర్ణాచారి, భీమగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. బాయిలర్ చికెన్!

దాణా నుంచి విక్రయం వరకు తనిఖీలు చేపట్టాలి.. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యమెందుకు?

కల్లూరు అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి)ప్రొటీన్ల కోసం చికెన్ తింటున్నారా? అయితే మాంసం నాణ్యత, పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండాలి. బాయిలర్ కోళ్ల పెంపకం, దాణా నాణ్యత, మాంసం నిల్వ, విక్రయాలపై పర్యవేక్షణ అవసరమనే చర్చ వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. మార్కెట్లో విక్రయించే చికెన్ నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

చికెన్‌తో అనారోగ్య ముప్పు!కలుషితమైన లేదా సరిగ్గా ఉడకని చికెన్ తినడం వల్ల సాల్మొనెల్లా, క్యాంపిలోబాక్టర్ వంటి బ్యాక్టీరియాల కారణంగా ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, వాంతులు సంభవించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.చిన్నపిల్లలు, వృద్ధుల్లో కొన్ని ఇన్ఫెక్షన్లు తీవ్రంగా మారే ప్రమాదం ఉంది.
తనిఖీలు ఎక్కడ?పౌల్ట్రీ ఫారాల్లో దాణా నాణ్యత, కోళ్ల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడంతోపాటు చికెన్ దుకాణాలు, హోటళ్లలో పరిశుభ్రతపై అధికారులు తనిఖీలు చేపట్టాలి. అనుమానాస్పద దాణా, మాంసం నమూనాలను ప్రయోగశాలలకు పంపించి ఫలితాలను వెల్లడించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి. వినియోగదారులు జాగ్రత్త!మాంసాన్ని సురక్షితంగా నిల్వ చేసి పూర్తిగా ఉడికించి తినాలి. ముడి చికెన్‌ను ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలి. కోడి బరువు తక్కువగా ఉందని ప్రొటీన్లు తక్కువని, వైరస్ సోకిందని నిర్ధారించలేం. అలాగే యూరియా కలుపుతున్నారనే ఆరోపణలను పరీక్షలతోనే నిర్ధారించాలి.ప్రజారోగ్యమే ముఖ్యం.. చికెన్ నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి!

చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

సీపీఎం డిమాండ్

చింతకాని, అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి): చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు.మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు రేషన్ బియ్యంతో పాటు 12 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డిప్యూటీ సీఎం ఇలాకాలో ఉన్న చింతకాని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దేశబోయిన ఉపేందర్, సీనియర్ నాయకులు వత్సవాయి జానకిరాముడు, యజ్ఞనారాయణ, రౌతు అప్పారావు, మండల డివిజన్ కమిటీ సభ్యులు కాటబత్తిని వీరబాబు, ఓబినబోయిన అచ్చుయ్య, లింగం కోటి, గడ్డం కోటేశ్వరరావు, బండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు జవ్వాది కుటుంబం అండ!

అవసరాన్ని గుర్తించి ఆపన్నహస్తం..

చర్ల, అక్టోబర్ 29: (వుదయం ప్రతినిధి)
గిరిజన నిరుపేద విద్యార్థుల విద్యాభ్యున్నతికి జవ్వాది కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు అందిస్తున్న సేవలు అభినందనీయమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సకాలంలో సహాయం అందించడం గొప్ప దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బాలికల విద్య కోసం చర్లలో ఏర్పాటు చేసిన శబరి బాలికా విద్యార్థి నిలయానికి హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి జవ్వాది ప్రశాంత్ తన స్నేహితులు కదిరి ముని యుగంధర్, త్రిపురాన నాగరాజు, బొడ్డుచర్ల శ్రీనివాస కార్తీక్, వొల్లోజు భాగయ్య, ఆదిత్య కుమార్ సూరె, సునీల్ వెల్లంకితో కలిసి రూ.25 వేల విలువైన ఎమరాన్ ఇన్వర్టర్, బ్యాటరీ, స్టాండ్, ఎల్ఈడీ బల్బులను వితరణగా అందజేశారు.విద్యార్థి నిలయంలో విద్యుత్ సౌకర్యం లేక బాలికలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది ప్రశాంత్‌ను సంప్రదించడంతో ఆయన తన స్నేహితులతో కలిసి వెంటనే స్పందించి అవసరమైన సామగ్రిని అందించడం ప్రశంసనీయమని ఆశాలత అన్నారు.శబరి బాలికా నిలయం కార్యదర్శి బందా స్వరూపరాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జవ్వాది ప్రశాంత్, ఆయన స్నేహితులు ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయానికి సహాయ సహకారాలు అందించడం సంతోషకరమన్నారు. గతంలో విద్యార్థుల అవసరాల కోసం 30 ట్రంకు పెట్టెలతో పాటు రూ.25 వేల విలువైన ఇన్వర్టర్, బ్యాటరీని అందజేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటు చేసిన శబరి బాలికా నిలయానికి కూడా అవసరమైన ఇన్వర్టర్‌ను అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.జవ్వాది ప్రశాంత్ తల్లిదండ్రులు కోదండ రాంబాబు--సుమతిరామ్ దంపతులు, ఆయన సోదరుడు శ్రీకాంత్--లావణ్య దంపతులు సైతం శబరి బాలికా నిలయం నిర్మాణం కోసం రూ.30 లక్షల విలువైన 10 సెంట్ల స్థలాన్ని, నిర్మాణ ఖర్చుల నిమిత్తం రూ.50 వేల నగదును విరాళంగా అందజేశారని తెలిపారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తమ నివాసంలోనే బాలికా విద్యార్థి నిలయాన్ని ఉచితంగా నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించడం వారి ఉదారతకు నిదర్శనమన్నారు.తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ కుమారులు, కుటుంబ సభ్యులు, వారి స్నేహితులు గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. నిరుపేద గిరిజన విద్యార్థుల విద్య, అభ్యున్నతి కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వ ఆర్థిక సహాయం లేకుండా కేవలం దాతల సహకారంతోనే విద్యార్థి నిలయాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.
దాతలు ముందుకొచ్చి విద్యార్థుల చదువుకు చేయూతనివ్వాలని, తద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశాలత పిలుపునిచ్చారు. దాతల సహకారాన్ని గుర్తుంచుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జవ్వాది మురళీకృష్ణ, వేములపల్లి ప్రవీణ్ బాబు, బుటారి సుజాత, తోలెం వరలక్ష్మి, సోడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

దమ్మపేట అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి):



అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో రేపు, 30-10-2026, శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దమ్మపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు కోరారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు పిలుపునిచ్చారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.కావున దమ్మపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
ఇట్లు,కక్కిరాల రమేష్దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
వనమాల శ్రీనివాసరావు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

దాసు సురేష్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి

నల్లగొండ, జిల్లాఅక్టోబరు 29: వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నల్లగొండలోని బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాసు సురేష్ గత 15 ఏళ్లుగా బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల సమస్యలతోపాటు అణగారిన కులాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని పేర్కొన్నారు. విద్యావంతుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా బీసీల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం సముచితమని అన్నారు. బీసీ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు దాసు సురేష్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జలదృశ్యం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సంబంధించిన జయంతి, వర్ధంతి కార్యక్రమాలతోపాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటున్నారని తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి స్పందించి, దాసు సురేష్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి జయరాం, పద్మశాలి సంఘం నాయకులు కర్నాటి మచ్చగిరి, గడ్డం దశరథ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ జాబితాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయాలి.

... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వచ్చే సోమవారం నాటికి అన్ని ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించాలి

ప్రమాద ప్రాంతాలు, ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలి

ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

పీఎం రాహత్ పథకంపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి

రోడ్ సేఫ్టీ కమిటి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, వుదయం బ్యూరో అక్టోబర్– 29:
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం క్రింద జిల్లాలోని ఆరోగ్యశ్రీ జాబితాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పని సరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం రాహత్ పథకం నోడల్ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం లక్ష్యాలు, అమలు విధానం, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన 60 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల వివరాలను ఆసుపత్రులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. వచ్చే శనివారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు) అవసరమైన పత్రాలతో ఖమ్మం కలెక్టరేట్‌కు హాజరై పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు కలెక్టరేట్‌లో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదివారం అవసరమైన పరీక్షలు నిర్వహించి, వచ్చే సోమవారం నాటికి ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు సమాచారం అందించి, పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స:రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 112 అత్యవసర సేవలకు ఫోన్ చేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. పీఎం రాహత్ పథకం ప్రయోజనాలు, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రమాద ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని ఆసుపత్రి వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని 108 అంబులెన్సులకు ట్రాకింగ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అంబులెన్సుల కదలికలు, బాధితులను ఆసుపత్రులకు తరలించే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని తగిన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి బాధితులను త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పీఎం రాహత్ పథకం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాద బాధితులకు డబ్బు లేక చికిత్స ఆలస్యం కాకుండా, 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడటమేనని, ఈ లక్ష్యం నెరవేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలుఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారిపై అధిక వేగం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రహదారిపై ప్రమాదాల సంఖ్య అధికంగా ఉండటానికి గల కారణాలను సమగ్రంగా విశ్లేషించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. అధిక వేగాన్ని నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ప్రమాదాల నివారణకు అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించా లని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పీఎం రాహత్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకాశాన్నంటుతున్న కిరాణా ధరలు.

దీపావళి వేళ సామాన్యుడి బడ్జెట్ కు చిల్లు..!

"వుదయం పత్రిక" ప్రత్యేక కథనం

చిలుకూరు అక్టోబర్ 29:(వుదయం)

దీపావళి పండుగ వచ్చిందంటే ఇళ్లలో సందడి, పిండివంటలు ఉండాలి. కానీ, ఈసారి పండుగకు కిరాణా సరుకులు కొనాలంటేనే సామాన్యుడి జేబుకు చిల్లు పడుతోంది. జుంటాయూన్నాయించి ఉప్పు జుూకు, పప్పులాయించి పంచదాూ, ఉల్లిగడ్డల జుూకు చీన్నింట్చ దీూలూ విపరీతంగా మోగడంతో కుటుంబ బడ్జట్ ఉక్కురిబిక్కుూజుతోంది.

జుంట్చంట్చ బడ్జుఖీ్ప =వ్రజు ఖీూం..
జూాూ్ఙ పల్లీ, ణ్ఫుజుూ, దీూజుూుాూ్ద్ ఝూన్నలు, ఛీగే కందిపప్పు, పెణూపప్పు, మిూపప్పు జుంట్చ పప్పుదీాన్యాల దీూలు ఆకాశ్ధాన్నంటూయు. పంచదాూ, ఖెల్లం, జుఖ్దాా దియుణుల ఖూ్చలు కలిపిత్త నృలూరీ క్చూణా బిల్లు తడిణ్పూపెడజుతోంది. జుూ్పొప ఉల్లిగడ్డలు, టజుూటాలు జుంట్చ కూూగాజీల దీూలు పేద, జుధ్యతూగతి వ్రపజలాయు జుూరింత ఇబ్బందులకు గురిచ్చణుఖిన్నాూయు. పండుగ పూట ఆర్షిక్ తిఖిడి..పరిమిత ఆదాజీంతో ఇల్లు గడపడ్ కష్టంగా ఉూ్న ఈ ూజ్జూ్ల, పండుగ ఖూ్చలు చీదూపు ఖీూంగా జుూూతున్నాూయు. గతర్ధూ చీన్ని ణూకులు కేఖారి కొ్స పరిఙ్షితి ్;క, చీత్యజుణ్ఫూ్ూట్చ్న పరిమితంగా కొుయిగోలు చణుఖిన్నాజుుని వ్రపజలు త్దూ జ్యుకఖిం చణుఖిన్నాూ. జూజుూరీ కూలీలు,.

చియుద్యోగ్ఞత్త ఇంట్చ చీద్వలు, పిల్లల చదుజులు దీళాయు మిగ్ధి; ణందీాదుుతో ఈ దీూలాయు ప్దా ఖీరించాలంటూ ఆందోళ్కాు చ్చందుతున్నాూ. వ్రపఖీుత్వం జోక్యం చణుకోూలి.. క్చూణా జాప్ల్ నిత్యాజుణూాల దీూలాయు చీదీకాూులు వీప్పట్చకప్పుడు పుర్యుక్షించాలి. కృతిజు కొూత ణృష్టించి చీదీక దీూలకు చ్మీ్మ్యాదీూులపై కఠిూ చర్యలు =ణుకోూలి. వ్రపఖీుత్వం తూపూ పప్పులు, ఝూన్నలు ూాయు= దీూలపై చీందించ జుూ్గాలాయు పరిూలించాలి, జుుగింపు..ఆదాజీం మోగకదీూయునా ఖూ్చలు జుూ్వతం విపరీతంగా మెూగుతుండటంతో ఖాజుూ్యుడి జుుద్దొ 'పండుగ పూట కూడా జుంట్చంట్చ బడ్జట్ గురించ త్లోచించ్దాా?' చీన త్దూ జ్యుకఖిజుజుతోంది. నిత్యాజుణూాలు చీందుఖాటు దీ్లో లబించిూప్పుడ దీదీూజుళ్పలుగులు వ్రపతి పేదూడి ఇంట్లో నిజ్ఞూు ఆూుందాన్ని నింపుతాయి.

కల్లూరు సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నదానం

అన్నప్రసాదం వడ్డించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు

కల్లూరు అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి)

కల్లూరు పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన పసుమర్తి చంద్రరావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యారు.

ప్రత్యేక పూజల్లో కమిషనర్,మేనేజర్

కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ సేవా కార్యక్రమంలో వారు పాల్గొనడం విశేషంగా నిలిచింది. భక్తిశ్రద్ధలతో అన్నదాన సేవమున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. భక్తి, సేవాభావం, సామాజిక ఐక్యతకు అన్నదాన కార్యక్రమం ప్రతీకగా నిలిచింది.

17వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె

అమ్మవారికి బోనం సమర్పించి నిరసన.. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

వైద్య సేవలకు ఆటంకం.. గ్రామీణ పేదల ఆరోగ్యంపై ప్రభావం

నల్గొండ, జిల్లా అక్టోబర్ 29వుదయం
నల్గొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు 17వ రోజు చేరిన ఎన్ఎంహెచ్ ఉద్యోగుల దీక్షలో

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరింది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంతో ఉద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట అమ్మవారికి బోనం సమర్పించి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటూ నిరసన వ్యక్తం చేశారు.

బేషరతుగా క్రమబద్ధీకరించాలి

ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను బేషరతుగా క్రమబద్ధీకరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సమ్మె 17వ రోజుకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్య సేవలకు ఆటంకం.. పేదలకు ఇబ్బందులు

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె ప్రభావం ప్రజారోగ్య సేవలపై పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో వైద్య సేవలకు ఈ ఉద్యోగులు కీలకం. ప్రస్తుతం చలికాలం ప్రారంభం కావడంతో జ్వరాలు, ఇతర సీజనల్ అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందడం అత్యవసరం.

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు చిన్నపాటి అనారోగ్య సమస్యలకు సైతం ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె దవాఖానాలపైనే ఆధారపడుతున్నారు. ఇలాంటి సమయంలో వైద్య సిబ్బంది సమ్మె కొనసాగితే రోగులకు పరీక్షలు, చికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రజారోగ్య సేవలపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజలకు వైద్య సేవల్లో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చర్చలు జరపాలని, బేషరతుగా క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కోరుతున్నారు. సమ్మె మరింత కాలం కొనసాగితే గ్రామీణ పేదలకు వైద్య సేవల పరంగా ఇబ్బందులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్, డాక్టర్ ప్రియాంక, ఆడియాలజిస్టులు అనిల్, సంతోష్, డాక్టర్ వెంకటేశం, ల్యాబ్ టెక్నీషియన్లు సురేష్, మౌనిక, మల్లికార్జున్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు (డీఈఓలు),ఆడియోలజీ డిపార్ట్మెంట్ బోడుపల్లి రమేష్, ఎంఎల్‌హెచ్‌పీలు, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టు, ఏఎన్ఎంలతో పాటు పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ప్రతి శాఖ అధికారి అభివృద్ధి నిధులపై అవగాహన కల్పించాలి

ప్రభుత్వ విప్ వేముల వీరేశం

నల్లగొండ, జిల్లాఅక్టోబరు 29: వుదయంనల్గొండ పట్టణ కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. ఆయా వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంపై అవగాహన కల్పించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించాలని స్పష్టం చేశారు. గురువారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్సీ ఎస్‌డీఎఫ్) వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గాల అభివృద్ధికి కేటాయించిన నిధులతో చేపడుతున్న పనులు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నిధుల వినియోగం కేవలం ఖర్చులకే పరిమితం కాకుండా, ఆయా వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రతి నెలా సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేముల వీరేశం తెలిపారు. ఆయా వర్గాల ఆదాయం, ఆస్తులు, జీవన ప్రమాణాలు పెరిగేలా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఆయా వర్గాల అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి నిధులకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేస్తూ, వాటిని సక్రమంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. యంగ్ ఇండియా స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. మొదట నియోజకవర్గానికి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ప్రారంభమైన కార్యక్రమాన్ని విస్తరించి, ప్రతి మండలానికి ఒక పాఠశాల ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

సంక్షేమ పథకాల అమలుపై దృష్టి

రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వేముల వీరేశం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు.

రైతులకు నష్టం జరగకుండా చూడాలి

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గుతూ, కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. నీటి వినియోగం, వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం మార్కెట్లకు చేరకముందే కొందరు వ్యాపారులు పొలాల వద్ద కొనుగోలు చేస్తున్న పరిస్థితుల్లో రైతులకు నష్టం కలగకుండా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. సాగునీరు, వ్యవసాయం, వైద్యారోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు తెలిపారు.

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వివిధ అంశాలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ విప్‌కు వివరించారు. స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ ఉపసంచాలకురాలు శశికళ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు... జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా

ఖమ్మం, వుదయం బ్యూరో అక్టోబర్– 29
గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. గురువారం సిటీ లైబ్రరీ లోని ఛాంబర్ లో చైర్మన్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించి, బడ్జెట్ పై చర్చించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకుల సౌకర్యాలు మరియు ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం 2026–2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని సొంత భవనాలు కలిగిన గ్రంథాలయాల మరమ్మతులు, కలరింగ్, శానిటేషన్, నూతన భవనాలు, టాయిలెట్లు, మంచినీటి వసతి వంటి పనులకు, రీడింగ్ రూమ్‌ల నిర్వహణకు నిధులు కేటాయించామన్నారు. పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థుల సౌలభ్యం కోసం కాంపిటీటివ్ రీడింగ్ మెటీరియల్స్, నూతన వార్తాపత్రికలు, మేగజైన్లు, బుక్ బైండింగ్ కొనుగోళ్లకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. గ్రంథాలయాల డిజిటలైజేషన్, ఇంటర్నెట్ సేవలు, కలర్ ప్రింటర్లు, అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విజువల్లి ఛాలెంజ్డ్ విభాగం ఏర్పాటుకు సాఫ్ట్‌వేర్, పరికరాల కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగులకు ప్రయాణ భత్యాలు, లోన్స్ ఁ అడ్వాన్సులు, సీపీఎస్ పెన్షన్ స్కీమ్ సర్దుబాట్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులకు నిబంధనల ప్రకారం ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ ల నుండి సెస్ బకాయిలు చెల్లించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి, చదువుకునే యువతకు, పాఠకులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, గ్రంథాలయ కార్యదర్శి పి. పద్మజ, జిల్లా వయోజన విద్య అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

వినియోగదారుల మన్ననలే వ్యాపారానికి పునాది

సూర్యాపేట , అక్టోబర్ 29: వుదయం ప్రతినిధి
వినియోగదారుల మన్ననలే వ్యాపార వృద్ధికి పునాది అని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్స్ హౌస్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో నూతనంగా వ్యాపార సంస్థను ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యాపారులు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, కౌన్సిలర్ నాగుల వాసు, డ్రై ఫ్రూట్స్ హౌస్ సిబ్బంది రమేష్, తిరుపతమ్మ, శివ, కవిత, రాజేష్, శివారెడ్డి, స్వాతి, తరుణి, నిర్వాహకులు రవి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని చంద్రగార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వీ.జు.నా మంజుల దేవి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంపీ డీకే అరుణ.

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల (వుదయం)
ఉద్యోగ విరమణ సందర్భంగా మంజుల దేవిని సన్మానించిన ఎం పీ డీకే అరుణ
ంంజుల దేవి వివిధ హోదాలో విద్య బోధనకు విశేష సేవలందించారు అనేకమంది పూర్వ విద్యార్థులు నేడు ఉన్నతస్థాయిలో స్థిరపడేలా విద్యాబుద్ధులు బోధించారు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ ఆ లోటు లేకుండా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ ఆసక్తి చూపుతున్నారు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చాలా బాగా చదువుతు మంచి ర్యాంకులు సాధిస్తున్నారు ప్రైవేటు పాఠశాలల కన్నా అధిక ప్రతిభ కనబరుస్తున్నారు భవిష్యత్ లో సమాజ అభివృద్ధికి మంజుల దేవి తన వంతు సేవలు సలహాలు సూచనలు అందించాలి మంజుల దేవి ఉద్యోగ విరమణ అనంతరం భావి జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎమ్మెల్సీ కోదండరాం జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి సాహితీ రెడ్డి శ్రీనాథ్ అమర్నాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం చేయాలి

ఫారం-18 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
డూప్లికేట్ ఓట్లను తిరస్కరించాలి
అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి

నల్లగొండ, జిల్లా అక్టోబరు 29:వుదయం
నల్గొండ పట్టణ కేంద్రంలో
వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫారం-18 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించాలని సూచించారు. నకిలీ, డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

గురువారం నల్లగొండ కలెక్టరేట్‌లోని వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌వోలు), రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవో)లతో ఆయన సమీక్ష నిర్వహించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో నల్లగొండ జిల్లా ముందంజలో ఉండటంపై జిల్లా కలెక్టర్, ఈఆర్‌వోలు, సిబ్బందిని అభినందించారు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లోనూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని వాసం వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. పట్టభద్రుల విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, ఉద్యోగ ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలన్నారు. విశ్వవిద్యాలయాలు జారీ చేసిన డిగ్రీ ధ్రువపత్రాలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి ధ్రువపత్రాల పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తిరస్కరించాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఓటర్ల నివాస వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, విద్యార్హతలను సంబంధిత అధికారులు ధ్రువీకరించాలని ఆదేశించారు. చిరునామా మార్పు దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, ముసాయిదా ఓటరు జాబితా, ఓటరు చీటీల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అందుబాటులో పోలింగ్ కేంద్రాలు
పోలింగ్ కేంద్రాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.
ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, జంబో బ్యాలెట్ బాక్సుల లభ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ జిల్లాలోనైనా ఎన్నికల సామగ్రి కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.రెండు షిఫ్టుల్లో దరఖాస్తుల పరిశీలనజిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డీటీసీలోని కంప్యూటర్ కేంద్రంలో 20 కంప్యూటర్లు ఏర్పాటు చేసి, సిబ్బందితో రెండు షిఫ్టుల్లో రాత్రింబవళ్లు దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఎంజీ యూనివర్సిటీ విద్యార్థుల సహకారం తీసుకుంటున్నామని, ఆర్డీవో స్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. రానున్న నాలుగు రోజుల్లో ఓటరు నమోదు సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, ఉమ్మడి జిల్లాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పారేలి మహేష్.



చిలుకూరు అక్టోబర్ 29:(వుదయం)
తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, చిలుకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పారేలి మహేష్, డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల పొలాల్లో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరగడంతో వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని కోరారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పంట నష్టపరిహారం అందించడంతో పాటు, పంటల బీమా వర్తించే రైతులకు బీమా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు భరోసా కల్పించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని పారేలి మహేష్, విజ్ఞప్తి చేశారు.

ముదిరాజులను బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్చాలి..

భువనగిరి పట్టణంలో పండుగల సాయన్న ముదిరాజు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
భువనగిరి :
ముదిరాజులను బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్చి భువనగిరి పట్టణంలో పండుగల సాయన్న ముదిరాజు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భువనగిరి పట్టణంలో ముదిరాజ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ముదిరాజుల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముదిరాజు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండుగల సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడాన్ని మొదటి విజయంగా వర్ణించారు. ముదిరాజుల ఏకైక కోరిక బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్చాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట నరసింహ ముదిరాజు, జిల్లా నాయకులు కుక్కుదువు సోమయ్య, మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు కొల్పుల అమరేందర్, ఇట్టబోయిన గోపాల్, సాధు విజయకుమార్, ప్రముఖ వ్యాపారవేత్త దిడ్డి కాడి నర్సింగరావు, కౌన్సిలర్లు నాయిని పూర్ణచందర్, గుర్రాల శ్రీనివాస్, తుమ్మల నాగేష్, నాయకులు తుమ్మల పాండు, పిట్టల బాలరాజు, భగత్, బిస్కుంట్ల సత్యనారాయణ, మాటూరు అశోక్, మాటూరు బాలేశ్వర్, జంగిటి రవి, గోరింకల శివ శంకర్, కుక్కుదువు కృష్ణ, మొలకల సత్యనారాయణ, ఉడత భాస్కర్, సిద్దంకి కోటయ్య, కస్తూరి పాండు, శాగంటి నరసింహ, గుర్రాల మల్లేశ్, కాలభైరవ, యాట కుమార్, డొప్ప వెంకటేష్, కనక బాలరాజు, శివ నాగేందర్, పోతరాజుల రవీందర్, బండి కృష్ణ, భరిగ శంకర్, సొప్పరి రమేష్, ఎనబోయిన చంద్రశేఖర్, పెంట వినయ్, పిట్టల రాములు, కొలుపుల పెద్ద కృష్ణ, ఎనబోయిన లింగమూర్తి, పెంట బోయిన నాగరాజు పాల్గొన్నారు.

నగర అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి
భూగర్భ మురుగునీటి పారుదల పనులు ఫిబ్రవరి 2027 నాటికి వంద శాతం పూర్తి చేయాలి
యూఐడీఎఫ్ నిధులతో మంజూరైన ప్రారంభం కాని 30 పనులను వెంటనే ప్రారంభించాలి
ఆస్తి పన్ను వసూళ్లు వంద శాతం సాధించాలి
ప్రభుత్వ భూములను పరి రక్షించాలి.. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించాలి
ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు మెరుగైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలి
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

ఖమ్మం వుదయం బ్యూరో, అక్టోబర్ -29:
ఖమ్మం నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

నగరంలో పట్టణ ప్రణాళిక, భవన నిర్మాణ అనుమతులు, మౌళిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై గురువారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగర పరిధిలో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.
అర్హులైన వారికి లేఅవుట్ అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని, అనుమతుల కోసం వచ్చే దరఖాస్తుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత శాఖల అధికారులతో లేఅవుట్ అనుమతులపై సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని, చెరువులు, నీటి వనరుల పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి అనుమతులు మంజూరు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

భవన నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ:
నగరంలో భవన నిర్మాణ అనుమతులను నిబంధనల ప్రకారం మాత్రమే మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగేలా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలకు నిబంధనల మేరకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించి, నగరంలో క్రమబద్ధమైన పట్టణ ప్రణాళిక అమలయ్యేలా చూడాలన్నారు.

యూఐడీఎఫ్ నిధులతో మంజూరైన పనుల్లో ఇప్పటివరకు ప్రారంభం కాని 30 పనులను వెంటనే ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న భూగర్భ మురుగునీటి పారుదల పనులను ఫిబ్రవరి 2027 నాటికి వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

నగరంలో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని నగరంలోని రహదారుల మధ్య డివైడర్లలో ఉన్న మొక్కలకు నీరు అందించేందుకు వినియోగించాలని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పన్నుల వసూళ్లలో వంద శాతం లక్ష్యం సాధించాలి:
నగరంలో ఆస్తిపన్నుతో పాటు నీటి సరఫరా, ఇతర మున్సిపల్ పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వెనుక బడిన ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాల సంఖ్యను పెంచాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు:
ఖమ్మం నగర పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్ అండ్ బీ అతిథి గృహం, బడ్జెట్ హోటల్, ఇంటిగ్రేటెడ్ డివిజన్ కార్యాలయ నిర్మాణాలకు అవసరమైన స్థలాలను సకాలంలో గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని తహసీల్దార్లకు సూచించారు. నగరంలో ఎక్కడా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు ఉండకూడదని, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. టేకులపల్లి బ్రిడ్జి వద్ద ప్రజల భద్రతకు అవసరమైన రక్షణ ఏర్పాట్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఖిల్లా రోప్‌వేకు అప్రోచ్ రోడ్డు.. బీసీ హాస్టళ్ల పనులు పూర్తి చేయాలి:
ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు చేరుకునేందుకు వీలుగా మెరుగైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.
నగరంలో నిర్మాణంలో ఉన్న మూడు బీసీ హాస్టళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.
ఈ సమీక్ష సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

అనంతగిరి అక్టోబర్ 29 వుదయం
మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో రైతులకు నిర్వహిచిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అందె సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు కాబట్టి నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని నీటి వనరులు పరిమితంగా ఉన్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు అందువల్ల నీటి వనరులను సంరక్షించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు పెసర మినుము బొబ్బెర శనగ వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు
గడ్డిపల్లి వ్యవసాయ శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయడం వల్ల పంట మధ్యలో నీటి కొరత ఏర్పడి దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు రైతులు తమ భూముల స్వభావం నేలలోని తేమ నీటి లభ్యతను బట్టి అనువైన ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు పంట మార్పిడి విధానాన్ని పాటించడం భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా నేల సారవంతతను కాపాడుకోవచ్చని వివరించారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని తెలిపారు

గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ భూగర్భ జలాల సరంక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు గ్రామంలో నీటివనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు
ఇట్టి కార్యక్రమంలో ఏఈవో అన్వేష్ హెచ్ ఈ వో ఇస్మాయిల్ పంచాయితీ కార్యదర్శి సౌమ్య రైతులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు దేవులపల్లి నరసింహారావు రేవూరి శ్రీనివాసరావు గుండ్లపల్లి వెంకన్న గూడపురి కోటయ్య కొరివి వెంకటేశ్వర్లు బుర్రా వీరబాబు దాములూరి సత్యనారాయణ వీరబోయిన సైదులు బుర్రా నాగమల్లేశ్వరరావు నేరెళ్ళ చంద్రయ్య మల్లెబోయిన మల్సూరు బొడ్డుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

వెలుగుమట్ల కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నవంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలి

... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

వెలుగుమట్ల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి

ఖమ్మం వుదయం బ్యూరో అక్టోబర్– 29

వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ నెలాఖరు లోగా యుద్ధపతిపాదన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణాలు మౌళిక వసతులతో సహా పూర్తి కావాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతి వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతి రోజూ పనులను, ఇళ్ల నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి సమస్య వచ్చిన అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు.

ఇళ్ల నిర్మాణంతోపాటు బస్తీ దవాఖానా, పాఠశాలల నిర్మాణాలు, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌళిక వసతుల పనులను పూర్తి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణ

లక్షెట్టిపేట, అక్టోబర్ 29 (వుదయం న్యూస్) :

రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరు తడి పంటలు సాగుపై దృష్టి సారించడం తో పాటు నేల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణ సూచించారు. గురువారం లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ రైతు వేదికలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు నేల సారవంతతను కాపాడుకోవడం భవిష్యత్తు వ్యవసాయానికి ఎంతో అవసరమని ఆయన తెలిపారు. నేల కోతను నివారించడం, సేంద్రియ పదార్థాల వినియోగాన్ని పెంచడం, పంటల మార్పిడి పద్ధతులను పాటించడం, సమతుల్యంగా ఎరువులను వినియోగించడం ద్వారా భూసారాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు. రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి పి. గోవర్ధన్ రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పద్మల్పురి కాకో ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

దండేపల్లి అక్టోబర్ 29 (వుదయం విలేఖరి) దండేపల్లి మండలంలోని గుడిరేవు శ్రీ పద్మల్ పురి కాకో ఆలయంలో నవంబర్ 1 నుండి 11 వరకు జరిగే దండారి,గుస్సాడి ఉత్సవాల గోడ పత్రులను తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదివాసీ నాయకులు కొమురం అనంతి,కనక జంగు,జలపతి,లింగారావ్,లాల్ సాబ్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొద్దుల భూమన్న పాల్గొన్నారు.

వరి పంట ధ్వంసం చేసిన అడవి పందులు

దండేపల్లి: అక్టోబర్ 29 (వుదయం విలేఖరి) దండేపల్లి గ్రామానికి చెందిన బొలిశెట్టి దత్తయ్య కు చెందిన దండేపల్లి శివారులో వరి పొలాన్ని అడవి పందులు ధ్వసం చేశాయి. దీంతో సుమారుగా ఎకరం నరకు పైగా పంట పాడైపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు

ఫోరెన్సిక్ ఆధారాలతో మాజీ సర్పంచ్ హత్య కేసు మిస్టరీ ఛేదన!

ప్రెస్ మీట్ లో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్

పాతర్లపాడు రామారావు హత్య కేసులో నలుగురు అరెస్ట్.. రెండు కత్తులు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

చింతకాని, అక్టోబర్ 29: (వుదయం ప్రతినిధి):చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో ఖమ్మం పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫోరెన్సిక్ ఆధారాలు, నిపుణుల విశ్లేషణతో సమగ్ర దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు కత్తులు, రెక్కీ నిర్వహణకు ఉపయోగించినట్లు భావిస్తున్న నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ వెల్లడించారు.

తెల్లవారుజామున హత్య.. పక్కా ఆధారాలతో దర్యాప్తు

పాతర్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామినేని రామారావు (72) 2025 అక్టోబర్ 31న తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 324/ 2025గా బీఎన్‌ఎస్ సెక్షన్లు 103(1), 190 కింద కేసు నమోదు చేశారు.

సంఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ సైన్స్ బృందాలు పరిశీలించి చెప్పులు, కాలి ముద్రలు, వస్త్రపు ముక్కలు, కత్తి కవర్‌తో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించాయి. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు, సాక్షుల వాంగ్మూలాలను విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగించారు.

బెంగళూరులో పాలిగ్రాఫ్ పరీక్షలు..

గాంధీనగర్ నిపుణుల సహకారం

కేసులో అనుమానితులు, సాక్షులు, ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన 24 మందికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి కోరారు. వారిలో ఆరుగురు స్వచ్ఛందంగా సమ్మతి తెలపడంతో 2026 జనవరిలో బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో పరీక్షలు నిర్వహించారు.

దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్‌లోని గాంధీనగర్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి విశ్లేషణ చేపట్టింది. ఈ పరీక్షలు, విశ్లేషణల ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర ఆధారాలతో సమన్వయం చేసి పరిశీలించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన నిందితులు వీరే

1. బోడపట్ల శ్రీనివాసరావు అలియాస్ మెంటల్ శ్రీను (34)
2. నూకల లింగయ్య (43)
3. మల్లారపు లక్ష్మయ్య (24)
4. కార్లపూడి ఉదయ్ కుమార్ అలియాస్ రుక్మాన్ కుమార్ (39)

వీరంతా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందినవారు.

రెండు కత్తులు.. నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

నిందితుల నుంచి నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు కత్తులు, రెక్కీ నిర్వహణ సమయంలో ఉపయోగించినట్లు భావిస్తున్న నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు బృందానికి కమిషనర్ ప్రశంసలు

ఈ కేసు దర్యాప్తును వైరా ఏసీపీ ఎస్. సారంగపాణి పర్యవేక్షించగా, వైరా సీఐ వై. వెంకట ప్రసాద్ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. ఎస్ఐలు వీరేందర్, జి. నరేష్ సహాయ దర్యాప్తులో పాల్గొన్నారు. కేసు ఛేదనలో విశేష కృషి చేసిన పోలీసు అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డులు అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానం, ఫోరెన్సిక్ నిపుణుల సహకారం, భౌతిక ఆధారాల విశ్లేషణతో కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్లిన పోలీసు బృందం కృషిని కమిషనర్ ప్రశంసించారు.

సర్వారం పంచాయతీ బిల్లుల విచారణ నివేదిక ఎక్కడ?

నెలలు గడుస్తున్నా రిపోర్టుపై స్పష్టత కరువు.. కార్యాలయంలో వెతికినా కనిపించని నివేదిక!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి)సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల్లో పెట్టిన మొత్తానికి చూపించిన బిల్లులకు పొంతన లేని విధంగా వ్యత్యాసాలు ఉన్నాయంటూ వుదయం తెలుగు దినపత్రికలో గతంలో ప్రచురితమైన కథనంపై జిల్లా పంచాయతీ అధికారి అనూష స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, సంబంధిత మండలాధికారులు పూర్తి నివేదిక అందించాలని ఆదేశించినట్లు అప్పట్లో వెల్లడించారు. నెలలు గడుస్తున్నా విచారణ నివేదికపై స్పష్టత లేకపోవడంపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విచారణ నివేదిక స్థితిగతులను తెలుసుకునేందుకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగా, సర్వారం గ్రామపంచాయతీకి సంబంధించిన నివేదిక కార్యాలయానికి వచ్చిందని, అక్కడే ఉందని అధికారి అనూష సమాధానమిచ్చినట్లు తెలిసింది. దీంతో సంబంధిత కార్యాలయ సిబ్బందిని నివేదిక తీసుకురావాలని ఆదేశించారు. సంబంధిత కార్యాలయ సిబ్బంది గంటల తరబడి కార్యాలయంలో వెతికినా నివేదిక లభించకపోవడం గమనార్హం. నివేదిక కార్యాలయంలోనే ఉందని చెబుతున్నప్పటికీ, సిబ్బంది వెతికినా అది లభించకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నివేదిక అందినట్లయితే దాని వివరాలు ఏమిటి? విచారణలో ఏయే అంశాలను పరిశీలించారు? బిల్లుల్లో వ్యత్యాసాలు ఉన్నాయా? ఉంటే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల ఖర్చుల విషయంలో పారదర్శకత ఎంతో కీలకం. బిల్లులకు సంబంధించిన లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నాయన్న ఆరోపణలపై విచారణ జరిపినప్పుడు, ఆ నివేదికను భద్రపరచడం, అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచడం అధికారుల బాధ్యత. నివేదిక అందుబాటులో లేకపోవడానికి కారణం ఏమిటన్నది స్పష్టం కావాల్సి ఉంది. ఇది అధికారుల పర్యవేక్షణ లోపమా? కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యమా? సర్వారం గ్రామపంచాయతీ బిల్లుల వ్యవహారంలో విచారణ నివేదికను వెంటనే గుర్తించి, దాని వివరాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాధనానికి సంబంధించిన అంశంలో జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించి, ఆరోపణలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు అభిప్రాయపడుతున్నారు.

టైగర్ జోన్ రద్దు చేయాలి. 68వ రోజుకు చేరిన భూమాచారి దీక్ష

జన్నారం, అక్టోబర్ 25 (వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని గ్రామాలను టైగర్ జోన్ నుండి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారంలో సామాజిక కార్యకర్త భూమాచారి చేస్తున్న నిరవధిక దీక్ష గురువారం నాటికీ 68వ రోజుకు చేరింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టైగర్ జోన్ కారణంగా ఆదివాసీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటవీ చట్టాల పేరుతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని, పోడు భూములు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు అనుమతులు రావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే టైగర్ జోన్ ను రద్దు చేసి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు..68వ రోజు దీక్షకు మద్దతుగా ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు బొంతల చంద్రమౌళి, అనుముల శ్రీనివాస్, కొత్త తిరుపతి, కాశెట్టి శ్రీనివాస్, కటకం సతీష్, రాథోడ్ తుకారాం తదితరులు సంఘీంభావం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టైగర్ జోన్ రద్దు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని, 68 రోజులుగా సానుకూల పోరాటం చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎవరూ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ప్రత్యక్ష పోరాటానికి రూపకల్పన చేయాలని, ఎంతవరకు సాగినా వదలకుండా టైగర్ జోన్ రద్దు విజయం సాధించే వరకు వదిలే ప్రసక్తే లేదని తెలిపారు.

భరోసా, షీ టీం కేంద్రాలను సందర్శించిన యునిసెఫ్ బృందం

బాధితులకు అందిస్తున్న సేవలపై ఆరా – పనితీరును అభినందించిన బృందం

సూర్యాపేట, అక్టోబర్ 29:

వుదయం ప్రతినిధిసూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు భరోసా కేంద్రాన్ని యునిసెఫ్ బాలల రక్షణ బృందం చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనికుట్టి జార్జ్, టెక్నికల్ అడ్వైజర్ డా. ఫిలిప్స్ లు గురువారం సందర్శించి, కేంద్రం ద్వారా బాధితులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితో కలిసి భరోసా కేంద్రం, షీ టీం కార్యాలయాలను సందర్శించిన బృందం సభ్యులు, లైంగిక దాడుల్లో బాధితులుగా ఉన్న మహిళా, బాల బాధితులకు పోలీస్ మహిళా భరోసా కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు, బాధితులకు తక్షణ సహాయం ఎలా అందిస్తున్నారు, వారి రక్షణ, పునరావాసం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. బాలల రక్షణలో పటిష్ట చర్యలు – అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డిఈ సందర్భంగా అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా, షీ టీం బృందాలు మహిళా, బాలల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాయని తెలిపారు. లైంగిక దాడి కేసుల్లో బాధితులుగా ఉన్న మహిళలు, చిన్నారులకు అండగా నిలవడం, వారిలో సామాజిక ధైర్యం, భద్రత కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. బాధితులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన, రక్షణపరమైన సేవలు అందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తోందని వివరించారు. బాధితులకు అవసరమైనప్పుడు కౌన్సెలింగ్, న్యాయపరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని, బాధితుల పరిస్థితిని బట్టి వారికి అవసరమైన పునరావాసం కల్పించడం, అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భరోసా కేంద్రం నందు నిర్వహిస్తున్న రికార్డ్స్ ను, కౌన్సిలింగ్ విధానాన్ని పరిశీలించిన బృందం భరోసా పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీంద్ర రెడ్డితో పాటు భరోసా టీం ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, యునిసెఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

నీటిని పొదుపు చేయాలి: ఎమ్మెల్యే బొజ్జు

జన్నారం,అక్టోబర్ 28 (వుదయం విలేఖరి) ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. అందరి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మండల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తీవ్ర నీటి కొరత, కరువు రాబోతోందని, ఈ ఏడాది వర్షాకాలంలో వానలు తక్కువగా పడ్డాయని, యాసంగిలో పంటలకు నీరు అందించే అవకాశం తక్కువగా ఉందని హెచ్చరించారు. రైతులు వరి పంట వేయవద్దని, ఒక్కో నీటి బొట్టును, విద్యుత్తును పొదుపుగా వాడాలని కోరారు. ప్రభుత్వపరంగా ఇప్పటికే రైతులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డి. లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ పస్సిఉల్లా,ఫాక్స్ చైర్మన్ అల్లం రవి,మండల అధికారులు,పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందు నాయక్, పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

కేకే-1 సీహెచ్‌పీ, రైల్వే సైడింగ్‌ను తనిఖీ చేసిన కార్పొరేట్ జీఎం

మంచిర్యాల/ మందమర్రి/అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి) మందమర్రి ఏరియాను సందర్శించిన కార్పొరేట్ జీఎం (ఈ అండ్ ఎం/సీహెచ్‌పీ) కే. శ్రీనివాసులుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,సింగరేణి అధికారులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన కేకే-1 సీహెచ్‌పీ, రైల్వే సైడింగ్‌ను తనిఖీ చేసి బొగ్గు నిర్వహణ, యంత్రాల పనితీరు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జీఎం కే. శ్రీనివాసులు మాట్లాడుతూ సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, మందమర్రి ఏరియా డీజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి, కార్పొరేట్ డీజీఎం (ఈ అండ్ ఎం) ఎస్.కె. కరీముల్లా, కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, డీజీఎం పర్సనల్ సీహెచ్. అశోక్, డీజీఎం సివిల్ మదీనా భాష తదితరులు పాల్గొన్నారు.

రామడుగు మండలంలో ఇందిరమ్మ ఇండ్లపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

జవ్వాజి హరీశ్ తాజా మాజీ ఎంపీపీ రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

రామడుగు, అక్టోబర్ 29 (వు దయం ప్రతినిధి) కరీంనగర్ జిల్లారామడుగు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పూర్తిగా ఇందిరమ్మ యాప్, గ్రామసభ తీర్మానం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఇందులో ఎవరి హస్తం ఉండదు.అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. రామడుగు మండలంలో ఇప్పటి వరకు అర్హులైన వారందరికీ దశల వారీగా ఇండ్లుమంజూరుఅవుతున్నాయి.ఎవరి దగ్గరా ఒక్క రూపాయి కూడా వసూలు చేయడం లేదు. ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా మండల అధికారులకు లేదా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చు.కొందరు రాజకీయ లబ్ధి కోసం, ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడం కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బాధితులు అంటూ ఎవరూ లేరు.
రామడుగు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగాఅమలవుతుంది. ఆధారాలు ఉంటే బయటపెట్టండి, లేని పక్షంలో తప్పుడుప్రచారాలుమానుకోవాలనిహెచ్చరిస్తున్నాం.రామడుగులో ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలా? ఇది పచ్చి అబద్ధం!"కొందరు కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. రామడుగు మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి పారదర్శకంగా, గ్రామసభల ద్వారా, అర్హులైన పేదలకే ఇస్తున్నారు. ఒక్క రూపాయి అవినీతి లేదు. ఆధారాలు లేని ఆరోపణలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలి.మా దగ్గర అన్ని రికార్డులు ఉన్నాయి. గ్రామసభ వీడియోలు ఉన్నాయి."
గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కట్టలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇస్తుంటే ఓర్వలేక ఇలాంటి కుట్రలు." బాధితులు అంటున్నారు – ఎవరు బాధితులు? పేర్లు చెప్పాలి. అనామకంగా ఆరోపణలు చేయడం కాదు." కలెక్టర్ విచారణకు మేమే సిద్ధం. విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయి, అప్పుడు తప్పుడు ఆరోపణలు చేసిన వారి పరువు పోతుంది.

పోలీసు అమరవీరులకు నివాళిగా గాయత్రి కాలేజ్ విద్యార్థుల రక్తదానం

పెద్దపల్లి, అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘన నివాళిగా భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గాయత్రి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేసి మానవత్వాన్ని చాటడంతో పాటు, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. ప్రాణదానం కంటే గొప్ప దానం లేదనే సందేశాన్ని చాటుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమ్మద్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు

కోరుట్ల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కోసం మండల స్థాయి క్రీడా పోటీలు ఇస్ఫూరిత వాతావరణం లో నిర్వహించారు ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ తమ ప్రతిభను క్రీడా ప్రతిభను చాటుకున్నారు పోటీల అనంతరం జరిగిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగుల నరేశం ఫిజియోథెరపి డాక్టర్ శివకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగుల నరేశం మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు శారీరక లోపాలు ఏ విద్యార్థి ప్రతిభకు కూడా అడ్డంకి కావని ప్రతి విద్యార్థిలోని దాగున్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని స్పష్టం చేశారు ప్రధానోపాధ్యాయులు అంకం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని జీవితంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు జిల్లా స్థాయి పోటీలు శనివారం రోజున జరుగుతాయి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఉపేంద్ర భాగ్యలక్ష్మి స్రవంతి సిఆర్పి పి గంగాధర్ పాల్గొన్నారు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన అక్టోబర్ నెల 2026 కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరయ్యారు చెత్త నిర్వహణలో ఆధునిక విధానాలు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో మన నుంచే మార్పు ప్రారంభం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆధునిక పద్ధతులతో పారిశుద్ధ్య నిర్వహణ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ ప్రాధాన్యత మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రొజెక్టర్ ద్వారా ఆధునిక పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కౌన్సిల్ సమావేశంలో భాగంగా ప్రొజెక్టర్ ద్వారా చెత్త నిర్వహణ తడి చెత్త పొడి చెత్త వేరు సేకరణ వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ పట్టణ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు చెత్తను మూల స్థాయిలోనే వేరు చేయడం మున్సిపల్ సిబ్బందికి సహకరించడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ చెత్త నిర్వహణలో ఆధునిక విధానాలను అవలంబిస్తూ పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు మార్పు మన నుంచే ప్రారంభం కావాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని తెలిపారు చెత్త సమస్య జగిత్యాల పట్టణానికే పరిమితం కాలేదని ధర్మపురి కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పొగ దుర్వాసన వంటి సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు చెత్తను మూలస్థాయిలోనే తడి పొడి చెత్తగా వేరు చేసి సేకరించడం వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేయడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వివరించారు గతంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చెత్త తిరిగి పేరుకుపోకుండా దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు చెత్త నిర్వహణలో ఆధునిక యంత్రాలు బేలర్లు

బాలల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన న్యాయమూర్తి మేఘన.

- బాధిత పిల్లలకు అండగా నిలవాలి.. నేరాలను దాచిపెట్టొద్దు.



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో, పట్టుదలతో నిరంతరం కృషి చేస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సిరిసిల్ల రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన సూచించారు. అదే సమయంలో బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పిల్లలపై జరిగే లైంగిక నేరాల నివారణకు అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోక్సో చట్టం ప్రకారం బాలలపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తన వంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని న్యాయమూర్తి సూచించారు. ఇలాంటి ఘటనలను దాచిపెట్టకుండా చట్టపరమైన చర్యలకు సహకరించాలన్నారు. బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందేలా చూడటంతో పాటు, వారి వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచాలని పేర్కొన్నారు. బాధితుల్లో భయాందోళనలు తొలగించి, మానసిక ధైర్యం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.తిరుపతి, లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు మార్కెట్‌కు రూ.3.94 కోట్ల నిధులు

- మర్రిపల్లిలో 12 ఎకరాల్లో మోడల్ మార్కెట్ యార్డు.
-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో నిధుల మంజూరు.

వేములవాడ, అక్టోబరు 29 : రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3.94 కోట్లు మంజూరు చేసింది. మొత్తం రూ.3,94,40,000 నిధులతో 11 రకాల అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి వద్ద 12 ఎకరాల్లో మోడల్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడంతోపాటు, వేములవాడ మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు. ఈ మేరకు గురువారం మార్కెట్ యార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్ హర్షం వ్యక్తం చేశారు.మర్రిపల్లిలో మార్కెట్ యార్డు ఏర్పాటుకు భూమి అవసరాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో జిల్లా కలెక్టర్ 12 ఎకరాల స్థలాన్ని కేటాయించారని ఛైర్మన్ తెలిపారు. మార్కెట్ కమిటీ భవనం, కార్యదర్శి భవనం, యార్డు నిర్మాణానికి సుమారు రూ.7 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి, ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమర్పించగా ప్రభుత్వం తొలి విడతగా రూ.3.94 కోట్లు మంజూరు చేసిందని వివరించారు.మర్రిపల్లి యార్డులో పిచ్చిమొక్కల తొలగింపు, భూమిని చదును చేయడం, ప్రహరీ నిర్మాణం, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి వసతి, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, ఆర్అండ్‌బీ రహదారి నుంచి అప్రోచ్ రోడ్డు, విద్యుదీకరణ, హైమాస్ట్ దీపాల ఏర్పాటు చేపట్టనున్నట్లు రొండి రాజు వెల్లడించారు. వేములవాడ మార్కెట్ యార్డులోని కవర్డ్ షెడ్‌ను 20 వ్యాపార గదులుగా మార్చనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ పంటలను విక్రయించుకునేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించి, అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో సుమారు రూ.1,000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఛైర్మన్ తెలిపారు. రాజరాజేశ్వరస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధికి రూ.250 కోట్లు, 80 అడుగుల రహదారి విస్తరణకు రూ.46 కోట్లు వెచ్చిస్తూ పనులు చేపడుతున్నట్లు వివరించారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిధుల సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు పాలకవర్గం, డైరెక్టర్లు, రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజ, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు దైత కుమార్, ఖమ్మం గణేష్, గుర్రం విద్యాసాగర్, మ్యాక స్రవంతి, హరి నందన్‌రెడ్డి, కత్తి కనకయ్య, వస్తాద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రతకు పోక్సో అండ.. హక్కులపై అవగాహన ముద్దు

సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో విద్యార్థులకు న్యాయ విజ్ఞానం

బాలల రక్షణ, వ్యక్తిగత భద్రతపై న్యాయమూర్తుల అవగాహన

ముత్తారం, అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి): బాలబాలికలపై లైంగిక నేరాలను అరికట్టడంతోపాటు వారి హక్కులను పరిరక్షించేందుకు చట్టాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని మంథని అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి, మేజిస్ట్రేట్ అనురాధ సూచించారు.బాలల భద్రత, వ్యక్తిగత రక్షణ,పోక్సో చట్టం, న్యాయవ్యవస్థ అందించే సేవలపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. మంథని లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో నిర్వహించిన 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు న్యాయ విజ్ఞానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. బాలబాలికలపై జరిగే లైంగిక వేధింపులు, నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం కీలకమని వివరించారు.పిల్లలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించి చట్టంలో ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు తమకు ఎదురయ్యే వేధింపులు,అనుచిత ప్రవర్తన వంటి ఘటనలను నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ఎలాంటి సమస్య ఎదురైనా భయంతో మౌనంగా ఉండకూడదని,ధైర్యంగా సహాయం కోరాలని పేర్కొన్నారు.విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకోవడంతోపాటు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తులు సూచించారు.బాలలపై జరిగే అన్యాయాలు, వివక్ష, వేధింపులను అరికట్టేందుకు చట్టాలు రక్షణ కల్పిస్తాయని వివరించారు.పాఠశాలల్లో బాలబాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.తోటి విద్యార్థులకు ఏదైనా సమస్య ఎదురైతే వారికి అండగా నిలవాలని,బాధితులను అవహేళన చేయకుండా సహాయం అందించాలని సూచించారు.సమాజంలో బాలబాలికలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో న్యాయవ్యవస్థ,పోలీసు వ్యవస్థ,న్యాయ సేవా సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు.చట్టాలపై అవగాహన ఉంటే అన్యాయం జరిగినప్పుడు ఎవరిని సంప్రదించాలి,ఎలాంటి సహాయం పొందవచ్చనే విషయాలపై స్పష్టత వస్తుందన్నారు.విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.బాలల రక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడంతోపాటు సురక్షిత సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమార్,సర్పంచ్ రాపెల్లి రాజయ్య,బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె. రఘోత్తం రెడ్డి,న్యాయవాదులు శశిభూషణ్ కాచే,షభానా,జి. శ్రీలక్ష్మి,మంథని శ్రీనివాస్, చిట్టిరెడ్డి అశోక్ రెడ్డి,ధర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది ఏ ఎస్సై చంద్రమౌళి,కానిస్టేబుల్స్,రాజ్ కుమార్,అనిల్,సౌజన్య,శ్వేత,, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ ఇంకెప్పుడు?

టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) 2023 జులై 1 నుంచి ఉద్యోగులకు పెన్షనర్ల కు రావాల్సిన తెలంగాణ రెండవ వేతన సవరణ కు ప్రభుత్వం కమిషన్ ను నియమించి 3 సంవత్సరాలు దాటినప్పటికీ అమలు కాకపోవడంపై తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు గురువారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎల్ ని నో నేపథ్యంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్న పరిస్థితుల్లో కొత్త పీ ఆర్ సీ కోసం ఉద్యోగులు పెన్షనర్లు ఎదురు చూస్తున్నారని మానవీయ కోణంలో ప్రభుత్వం అర్థం చేసుకొని 51 శాతం ఫిట్మెంట్ తో వేతన సవరణ కు ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు పి అశోక్ రావు వి ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ ఎండి యాకుబ్ ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్ కార్యదర్శి దుబ్బేశం కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు కె మురళి మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకూబ్ నారాయణ కరుణ విజయలక్ష్మి వివిధ మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

కొండగట్టు ఆలయానికి భారీ ఆదాయం..!!

మల్యాల మండలం అక్టోబర్ 29 (వుదయం న్యూస్) : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలోని 76 రోజులకు గాను 14 హుండీలు లెక్కింపు చేయాగా ఆదాయం రూ.1, 23,00984 వచ్చినట్లు ఆలయ అధికారి అంజనారెడ్డి తెలిపారు.అందులో భాగంగా మిశ్రమ వెండి , బంగారం మరియు 68 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శివ శక్తి సేవాసమితి – శ్రీ శక్తి సేవా ట్రస్ట్ , ఆలయ అర్చకులు అధికారులు , పోలీస్ సిబ్బంది , బ్యాంకు సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పాఠశాలల వాలీ బాల్ పోటీలకు ఎంపికైన తాటిపల్లి గురుకుల విద్యార్థినులు

మల్యాల మండలం అక్టోబర్ 29 (వుదయం న్యూస్): జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17 బాలికల వాలీ బాల్ పోటీలలో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎం.దర్శిని , పి.అస్మిత , కే.అక్షయ లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 30 వ తేదీన పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల వాలీ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు. విద్యార్థినులను పి. ఇ. టి. మధులిక మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పాఠశాలల కరాటే పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

మల్యాల మండలం అక్టోబర్ 29 (వుదయం న్యూస్): జగిత్యాల జిల్లాలోని పొన్నాల గార్డెన్ లో జరిగిన జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14 కరాటే పోటీలలో భాగంగా 30కిలోల బరువు విభాగంలో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కే.మనుశ్రీ అత్యంత ప్రతిభ కనబరిచి , ఈ నెల 31 వరకి జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కరటిపోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస వెల్లడించారు. విద్యార్థిని పి. ఇ. టి మధులిక , గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు అభినందించారు.

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్‌ను తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో అమలు చేయనున్న సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని ఇటీవల ప్రభుత్వం ప్రారంభించిన అల్పాహార పథకాన్ని కూడా వంట కార్మికులతోనే నిర్వహించాలని వారు కోరారు అల్పాహార పథకానికి సంబంధించిన విధి విధానాలను వెంటనే ప్రకటించాలని వంట కార్మికులకు అవసరమైన గ్యాస్‌తో పాటు వంట సరుకులను ప్రభుత్వం పూర్తిగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు వర్కర్స్ యూనియన్ సభ్యుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ స్పందిస్తూ వారి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 33వ వార్డుకు చెందిన కుక్కల అఖిల భర్త కుక్కల శ్రీకాంత్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష 6 వేల రూపాయల విలువైన చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందన్నారు ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ సుజాత రాము కుమార్ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెటపల్లి కోరుట్ల పట్టణాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అందువల్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నేషనల్ హైవే డిఈ తో మాట్లాడి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అవసరమైన రోడ్డు వెడల్పు సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు వెంటనే స్పందించిన అధికారులు మెట్ పల్లి కోరుట్ల పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే వెంకటాపుర్ స్టేజీ మోహన్ రావ్ పేట క్రాసింగ్ అలాగే కోరుట్ల పట్టణంలో బస్టాండ్ వద్ద కుంగిన రోడ్ తో పాటు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు

రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స

- జిల్లాలో 7 ఆసుపత్రుల్లో పీఎం రహత్ సేవలు..

సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 29 (వుదయం ప్రతినిధి) : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ (గ్రావీ =ూనాూ) పథకంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. జిల్లాలోని ఏడు ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పథకం నిబంధనలకు అనుగుణంగా రోడ్డు ప్రమాద బాధితులు గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు, ఏడు రోజులపాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందేలా సహకరించాలని కోరారు. ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రమాద సమయంలో క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కోరారు.

ఎల్‌నినో సవాళ్లను అధిగమిద్దాం

- ఆయిల్‌పామ్ తోటలను సంరక్షించుకుందాం!

- నీటి సంరక్షణతోనే ఆయిల్‌పామ్ సాగుకు భరోసా - జిల్లా ఉద్యాన అధికారి గద్దం శ్యాంప్రసాద్

పెద్దపల్లి, అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాల లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ఆయిల్‌పామ్ రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ఉద్యాన అధికారి గద్దం శ్యాంప్రసాద్ సూచించారు. తేదీ 29.10.2026 రోజున వివిధ అయిల్ పామ్ తోటల సందర్శనలో భాగంగా శ్రీ. దుర్గంపూడి కమలాకర్ రెడ్డి, గట్టు సింగారం తోటను సందర్శించడం జరిగింది. ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే వాణిజ్య పంట అయినప్పటికీ, నిరంతర నీటి లభ్యత, సమతుల్య పోషక యాజమాన్యం అత్యంత అవసరమని తెలిపారు.

రైతులు పాటించాల్సిన ముఖ్య సూచనలు:

1. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించాలి.
2. తోటల్లో ఎండిన ఆకులు, సేంద్రియ పదార్థాలతో మల్చింగ్ చేపట్టి నేలలో తేమను కాపాడాలి.
3. నీటి లభ్యతను బట్టి శాస్త్రీయ పద్ధతిలో నీటి తడులు అందించాలి.
4. సేంద్రియ ఎరువులు, సమతుల్య పోషకాల ద్వారా మొక్కల ఆరోగ్యాన్ని, పుష్పగుచ్ఛాల అభివృద్ధిని కాపాడాలి.
5. వర్షపు నీటి సంరక్షణకు వ్యవసాయ కుంటలు, ఇతర నీటి నిల్వ పద్ధతులను వినియోగించుకోవాలి.
6. కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులు ముందుగా దీర్ఘకాలిక నీటి వనరులను నిర్ధారించుకోవాలి.

ఆయల్‌పామ్ సాగులో నీటి పొదుపు, శాస్త్రీయ యాజమాన్యం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని, రైతులు ఉద్యాన శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటించాలని కోరారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, డ్రిప్ పరికరాలు, యాంత్రీకరణ సదుపాయాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ.గద్దం శ్యామ్ ప్రసాద్, తిరుమల అయిల్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహన అధికారి శ్రీ కెషు కళ్యాణ్కర్ , ఉద్యాన విస్తరణ అధికారి రాము, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా భావించాలి.. డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి.

పెద్దపల్లి, అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలోని అమర చందు కళ్యాణ మండపంలో పెద్దపల్లి డివిజన్ పోలీసులు, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా డీసీపీ భూక్యా రామ్ రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ శిబిరంలో యువకులు, పోలీసు సిబ్బంది కలిపి మొత్తం 350 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అందక ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా భావించి యువత సేవాభావంతో ముందుకు రావాలని సూచించారు. పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేనందున ఆరోగ్యవంతులు రక్తదానానికి ముందుకు రావాలని, ప్రజల్లో దీనిపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం. రంగాపూర్ గ్రామానికి చెందిన రాజకుమార్ 104వసారి రక్తదానం చేసి తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. నిరంతరం రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతగా నిలుస్తున్న రాజకుమార్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ రమేష్‌బాబు, ఎస్‌ఐలు రాజశేఖర్, నాయిని మధుకర్, శ్వేత, నరేష్, శ్రీకాంత్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మధు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత కమిషనరేట్‌గా రామగుండం

పెద్దపల్లి, (రామగుండం) అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరా,విక్రయాలను అరికట్టేందుకు సరఫరా చేసే పెడ్లర్లపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు,వారికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న మూలాలను గుర్తించి మొత్తం సరఫరా వ్యవస్థను ఛేదించాలని తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఈగిల్ టీమ్) ఎస్పీ గిరిధర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ కేసులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రామగుండం కమిషనరేట్ పరిధిలో నమోదైన ఎన్ డి పి ఎస్ కేసుల పురోగతి,పెండింగ్ కేసులు,దర్యాప్తు స్థితిగతులు, నిందితుల కార్యకలాపాలు, గంజాయి సరఫరా మార్గాలు తదితర అంశాలను ఎస్పీ గిరిధర్ సమగ్రంగా సమీక్షించారు.

పెండింగ్‌లో ఉన్న కేసులకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులో దర్యాప్తు పురోగతిని పరిశీలిస్తూ,కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, సాక్ష్యాధారాలసేకరణ,నిందితుల గుర్తింపు,సరఫరా మూలాల అన్వేషణ తదితర అంశాల్లో దర్యాప్తు అధికారులు వృత్తిపర మైన నైపుణ్యంతో వ్యవహరించాలనిసూచించారు.

ఈ సందర్భంగా ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ గంజాయి విక్రయించేవ్యక్తులను మాత్రమే గుర్తించి కేసులు నమోదు చేయడం కాకుండా, వారికి గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది,ఎవరు సరఫరా చేస్తున్నారు,ఏ మార్గాల్లో రవాణా చేస్తున్నారు అనే అంశాలపై లోతైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. గంజాయి,మాదకద్రవ్యాల సరఫరా గొలుసులోని ప్రతి స్థాయిని గుర్తించి,పెడ్లర్ల నుంచి ప్రధాన సరఫరాదారుల వరకు మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించే విధంగా సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా,నిల్వ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని,అనుమానాస్పద వ్యక్తులు,ప్రదేశాలు, సరఫరా మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మాదక ద్రవ్య రహిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు,నిల్వలు,రవాణాపై నిరంతరం సమాచార వ్యవస్థ ను బలోపేతం చేస్తూ ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల కేసుల్లో దర్యాప్తు అధికారులు వృత్తి పరమైన నైపుణ్యంతో,చట్టపరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ దర్యాప్తు చేపట్టాలని సూచించారు.

ఎన్ డి పి ఎస్ చట్టంనిబంధనల ప్రకారం నిందితుల అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి,చట్టపరమైనప్రక్రియను అనుసరించి ప్రాపర్టీ సీజ్/ ఫ్రీజ్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిందితులకు మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులు, సరఫరా మార్గాలు,ఆర్థిక లావాదేవీలు,నెట్‌వర్క్‌పై దృష్టి సారించి దర్యాప్తును విస్తరించా లని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం కేసులు నమోదు చేయడంతో పూర్తికాదని,సరఫరా మూలాల ను ఛేదించడం,వినియోగదారు లను గుర్తించి కౌన్సెలింగ్ అందించడం,యువతను అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యపరచడం వంటి బహుముఖ చర్యలు అవసరమని కమిషనర్ తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం,డ్రగ్స్ సరఫరా వ్యవస్థను సమూలంగా నిర్మూలించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

నూతన వధూవరులకు దొడ్డ బాలాజీ ఆశీస్సులు

ముత్తారం అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి)కరీంనగర్ వసుంధర కన్వెన్షన్‌లో జరిగిన శశికుమార్ చారి--సుచిత్ర వివాహ వేడుకకు ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, వాజీద్ పాషా, లక్కం ప్రభాకర్, తోడేటి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని సబ్ డివిజన్ పోలీసు అధికారుల సైక్లింగ్

పెద్దపల్లి, (గోదావరిఖని) అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు గురువారం ఉదయం సైక్లింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కు చెందిన పోలీసు అధికారులు కలిసి సైక్లింగ్ చేశారు. పోలీసు అధికారులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి. విధి నిర్వహణలో చురుకుదనం క్రమశిక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం ఎంతోఅవసరమననే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఇంద్రాసేణారెడ్డి , ఎస్ఐ హరి శేఖర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్..

జూలపల్లిలో అంతర్రాష్ట్ర చోరీ ముఠా గుట్టురట్టు

పెద్దపల్లి, (జూలపల్లి) అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను జూలపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన ఆభరణాలను విక్రయించేందుకు వెళ్తుండగా అక్టోబర్ 28న పెద్దాపూర్ బస్‌స్టాప్ వద్ద నిందితులను పట్టుకున్నట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. కుమ్మరికుంటకు చెందిన ఎక్కిరాల రాకేశ్ (20), పెద్దాపూర్‌కు చెందిన కళ్ళెపెల్లి జాన్ (21), కళ్ళెపెల్లి సాయి చరణ్ (19) నిందితులుగా గుర్తించారు. ఇంటి యజమానులు లేని సమయంలో తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి ఆభరణాలను దొంగిలించేవారని, బంగారాన్ని మహారాష్ట్రకు తీసుకెళ్లి కరిగించడం లేదా గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించడం చేసేవారని విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. జూన్ 15న కుమ్మరికుంటలో వడ్డూరి సాగర్ ఇంట్లో, సెప్టెంబర్ 21న పెద్దాపూర్‌లో కొత్తపల్లి పద్మ ఇంట్లో, అక్టోబర్ 14న అదే గ్రామానికి చెందిన కళ్ళెపెల్లి అంజయ్య ఇంట్లో జరిగిన చోరీల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి సుమారు 10 గ్రాముల బంగారు ముద్ద, 2.9 గ్రాముల బంగారు చెవి కమ్మలు, 58 గ్రాముల వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఇళ్లను విడిచి వెళ్లేటప్పుడు భద్రతా చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జూలపల్లి ఎస్సై మల్లేష్ సూచించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటిసి

ముత్తారం అక్టోబర్ 29(వుదయం ప్రతినిధి):ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కేశనపల్లి గ్రామానికి చెందిన తోట రాజు--దివ్య వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు ముత్తారంమాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజు--దివ్య దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల--కుమార్, ఉపసర్పంచ్ సదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్,వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం వంజరు పల్లి గ్రామంలో పుల్ల మల్లయ్య కొడుకు వివాహ కార్యక్రమానికి హాజరైన వధూ వరులకు శుభా కాంక్షలు తెలిపి గ్రామానికి చెందిన మోతుకు దశరతం తండ్రి మీనయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మోతుకు రాజం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు సర్పంచులు గంగ మల్లయ్య ప్రకాష్ మాజీ ఎంపీటీసీ కూడుకల లక్ష్మణ్ మాజీ సర్పంచులు నరేష్ మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ మాజీ ఉప సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన ఉంగరాల లక్ష్మిరాజం తల్లి ఉంగరాల అమృతమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ పాక్స్ డైరెక్టర్ దామోదర్ రావు,మాజీ పాక్స్ చైర్మెన్ సదాశివ రావు ఉపసర్పంచ్ శేఖర్ మాజీ ఎంపీటీసీ శంకర్ వార్డ్ మెంబెర్ మహేష్ గౌడ్ సర్పంచ్ ప్రకాష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ పడిగేల శ్రీనివాస్ చేదలి తిరుపతి గంగాధర్ లక్ష్మిరాజం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 2న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిరాహార దీక్ష

పెద్దపల్లి, (గోదావరిఖని) అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) : పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఖర్జీ కమ్మి భూములకు పట్టాల జారీ, అంతర్గాం మంచిర్యాల వంతెన నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు వంటి నాలుగు కీలక అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 2న అంతర్గాం మండల కేంద్రంలో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలుగుతాయని ఖర్జీ కమ్మి భూములకు పట్టాలు అందించడం ద్వారా భూసమస్య పరిస్కారమవుతుందని పేర్కొన్నారు. అంతర్గాం మంచిర్యాల ప్రాంతాలను కలిపేల గోదావరి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని కోరుకంటి చందర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న ఈ నిరాహార దీక్షకు ప్రజలు పార్టీ శ్రేణులు మద్దతు తెలుపుపాలని ఆయన కోరారు.

కేజీబీవీ జగిత్యాలలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శి సరిత మట్టా జగిత్యాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు పోక్సో (పోక్స్) చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పోక్సో చట్టంపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాట్లాడుతూ పోక్సో చట్టం 2012 (ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్) అనేది 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక వేధింపులు లైంగిక దాడులు అశ్లీల కార్యకలాపాల నుంచి రక్షించడానికి రూపొందించిన ప్రత్యేక చట్టమని వివరించారు బాలబాలికలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించి ఈ చట్టం కఠినమైన నిబంధనలను కలిగి ఉందని తెలిపారు విద్యార్థినులకు తమ శరీరంపై తమకు హక్కు ఉందని ఎవరైనా అనుచితంగా తాకడం అసభ్యంగా ప్రవర్తించడం లైంగిక ఉద్దేశంతో బెదిరించడం లేదా ఆన్‌లైన్‌లో అసభ్యకరమైన సందేశాలు పంపడం వంటి చర్యలను నిర్లక్ష్యం చేయకూడదని వివరించారు ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక నేరాల సమాచారం అందినప్పుడు చట్టబద్ధమైన విధానంలో సంబంధిత అధికారులకు నివేదించడం ముఖ్యమని, బాధిత పిల్లల గోప్యతను కాపాడటం వారికి గౌరవప్రదమైన మరియు బాలల అనుకూల వాతావరణాన్ని కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు పిల్లల భద్రత అనేది కుటుంబం పాఠశాల మరియు సమాజం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టపరమైన హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు లైంగిక వేధింపులను గుర్తించడం వాటిని నివేదించడం సురక్షితమైన వాతావరణంలో విద్యను కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీవో) సురేష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు